ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

పెందుర్తి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. మండలంలోని 12 జెడ్పీ/ప్రభుత్వ హైస్కూళ్ల విద్యార్థులు తమ వినూత్న ఆలోచనల నమూనాలను ప్రదర్శించారు. ఎంపీడీవో వెంకటరావు, ఎంఈవో సువర్ణ, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రదర్శనను తిలకిస్తున్న ఎంపీడీవో వెంకటరావు, ఎంఈవో సువర్ణ

సజావుగా పింఛన్ల పంపిణీ



పింఛన్లు అందిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సజావుగా పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. నూతనంగా మంజూరైన వితంతు పింఛన్లను చినముషిడివాడలో మంగళవారం ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శానాపతి వసంత, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Seethammadhara, Vizag Contact: 98855 97766	
Cashew. Kg.	800/-
Cashew Split Kg	800/-
Cashew Skin Kg	900/-
Almond California Kg	850/-
Plain Pista Kg	1450/-
Salted Pista Kg	950/-
Walnuts With Shell	650/-
Walnuts Kg	1500/-
Gulf Dates. 400g	130/-
Kismis Kg	290/-
Green Kismis	290/-
Black Kismis Kg	450/-
Dry Grapes Kg	400/-
Dry Dates Kg	290/-
Dry Apricots Kg	850/-
Sabza Kg	300/-
Plain Flax Seeds Kg	100/-
Pumpkin Seeds Kg	390/-
Sunflower Seeds Kg	190/-
Melon Seeds Kg	600/-
Mixed Dry Fruits 400g	300/-
Mahabeera Kg	100/-
Jumbo Anjeer Kg	1400/-
Anjeer Kg	950/-

sattva NATURALS
Note: Offer on Kg & 500g Packets Only From 1st to 31st january

PLOT FOR SALE

■ విశాఖ-రాయపూర్ నేషనల్ హైవేలో బొండపల్లి మండల కేంద్రంను ఆనుకొని గొట్లాం బైపాస్‌కి కేవలం 6KMదూరంలో మంచి ఫామ్‌ల్యాండ్ వెంచర్ 25000 గజాలు కలదు. మార్కెటింగ్ ప్రమోటర్స్‌ను సంప్రదించగలరు. Cell :89853 91855, 83399 98888 [S-1244416]

Services

BUSINESS OFFER

■ టైలరింగ్ వర్క్ షాప్ ఫ్రాంచేంజ్‌గా ఇన్వెస్ట్‌మెంట్ చేసేవారు కావలెను. నెలనెల పనికి తగ్గ ఆదాయం కల్పును. ఫోన్ : 90007 92363, 70936 32399 [V- 823984]

■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబి డైపర్ మెషీన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 9643010487, 8376089771, 011-25920179 [DA-6124]

CHANGE OF NAME

■ I, Manish Daga S/o, Harakh Chand Daga R/o 9-42-8 Flat No 502 Sai Sikhara Enclave Balaji Nagar Siripuram Vishakapatnam have changed my name to Manish Kumar Daga. [DA-40224]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 12678]

CHANGE OF NAME

I, **SWATI DEVI NAHATA** (New Name), W/o. Mukesh Kumar Nahata, previously called as **SWATI NAHATA** (Old Name), resident of D.No.2-46-10, Flat No.TF-405, Navya Gadiraju Empire, Sector-11, MVP Colony, Visakhapatnam -530017, Andhra Pradesh. Now change my name from **SWATI NAHATA** (Old Name) to **SWATI DEVI NAHATA** (New Name). Henceforth I will be called as **SWATI DEVI NAHATA** (New Name) for all purpose.

CHANGE OF NAME

I, **LOKRAJ KUMAR KOSURI**, Son of MOHAN RAO KOSURI, Resident at Door no. 50-78-8/3, Seethammapeta, Visakhapatnam District, AP- 530016 have changed My name from **LOKRAJ KUMAR KOSURI** (Old name) to **RAJ KUMAR LOK KOSURI** (New name), hence after all my documents and correspondence will continue with my new name **RAJ KUMAR LOK KOSURI**

WANTED

■ రియల్ ఎస్టేట్ Co. HYD, కోకాపేట్, శంకరపల్లిలో విల్లాస్/ప్లాట్స్ సేల్స్‌కై మార్కెటింగ్ Exe.జీ+కమీషన్+2వీలర్+రూం+భో ఫ్రీ. Age : 30, నె. లక్ష రూ. ఫ్రెష్/Exp. 7416396781 [HA-15242]

■ రాయపూర్ (ఛత్తీస్‌గఢ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాలు బట్టి సంప్రదించండి-9425203443 [HA-7423]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



అగ్నిప్రమాద బాధితులకు అదీప్‌రాజ్ సాయం

సబ్బవరం: మండలంలోని ఇరువాడ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులను మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పరామర్శించారు. గ్రామంలో డిసెంబర్ 28న జరిగిన అగ్నిప్రమాదంలో రెండు పశువుల పాకలు దగ్ధమయ్యాయి. వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు ఈ విషయాన్ని అదీప్‌రాజ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్థానిక నాయకులతో కలిసి బాధితులైన మజ్జి దేవుడమ్మ, గేదెల శ్రీనివాసరావుకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. బాధితులను పరామర్శించిన వారిలో సీనియర్ నాయకులు కొటాన రాము, పార్టీ మండల అధ్యక్షుడు కర్రి బాబు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్‌రాజ్, బలిరెడ్డి కనకరాజు, మామిడి బంగారినాయుడు, అంతకాపల్లి సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, యర్రంశెట్టి రాము, మాజీ సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీను, కర్రి రాజు ఉన్నారు.





5న రవాణా రంగ కార్మికుల సదస్సు

పరవాడ: దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న రోడ్డు రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జనవరి 5న అనకాపల్లిలో సదస్సు నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మంగళవారం మీడియాకు తెలిపారు. ఈ సదస్సుకు రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు సదస్సు పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.



'పంచగ్రామాల సమస్యకు పరిష్కారం'

సింహాచలం: సింహాచలం దేవస్థానంతో ముడిపడి ఉన్న పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అడవివరం ఎస్సీ కాలనీలో పింఛన్ల పంపిణీలో పాల్గొని మీడియాతో మాట్లాడారు. బీఆర్‌టీఎస్ విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్‌లు ఇప్పించే పూచీ తనదేనన్నారు.

విద్యుత్ చార్జీలపై నిరసన

సబ్బవరం: పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో మంగళవారం కరపత్రాలను పంచుతూ నిరసన తెలిపారు.







